
సూర్యాపేట టౌన్ : 9వ వార్డులో సభకు వెళ్లే బస్సుకు జెండా ఊపి ప్రారంభిస్తున్న మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ


సూర్యాపేట టౌన్ : 36వ వార్డులో జెండా ఎగురవేస్తున్న మున్సిపల్ మాజీ చైర్మన్ గండూరి ప్రకాశ్


సూర్యాపేట : 45వ వార్డులో జెండా ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు గండూరి కృపాకర్


సూర్యాపేట : 20వ వార్డులో బీఆర్ఎస్ జాయింట్ సెక్రటరీ షకీల్ ఆధ్వర్యంలో సభకు తరలుతున్న పార్టీ శ్రేణులు


కోదాడ : పట్టణంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలల వేసి జై బీఆర్ఎస్ నినాదాలు చేస్తూ సభకు తరలుతున్న బీఆర్ఎస్ శ్రేణులు.


కోదాడ రూరల్ : జెండా ఊపి వాహనాలకు ప్రారంభిస్తున్న మాజీ ఎంపీపీ కవితారెడ్డి


మునగాల : బీఆర్ఎస్ జెండాను ఎగురవేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తొగరు రమేశ్


సూరాపేట మండలం : రామచంద్రాపురంలో బీఆర్ఎస్ నాయకుడు బత్తిని శ్రీరాములు గౌడ్ ఆధ్వర్యంలో సభకు తరలుతున్న పార్టీ శ్రేణులు

# వరంగల్ దారులన్నీ గులాబీమయం

## ఘనంగా బీఆర్ఎస్ రజతోత్సవం


అర్వపల్లి : బొల్లంపల్లి నుంచి రజతోత్సవ సభకు బయల్దేరుతున్న బీఆర్ఎస్ శ్రేణులు.

నేరేడుచర్ల/సూర్యాపేట/సూర్యాపేటటౌన్ , ఏప్రిల్ 27 : వరంగల్ జిల్లా ఎల్కతుర్తి వేదికగా నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని అన్నీ గ్రామాల నుంచి భారీ స్థాయిలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ఆదివారం స్వచ్ఛదంగగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు గులాబీ జెండాలను ఆవిష్కరించారు. కోలాట బృందాలు, డప్పుకళాకారుల నృత్యాలు, బాణా సంచా పేల్చి, వీధుల్లో ర్యాలీలు నిర్వహించి జై తెలంగాణ, జై కేసీఆర్, నినాదాలతో సభకు తరలి వెళ్లారు.


తుంగతుర్తి, : రజతోత్సవ వేడుకల్లో బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు.


తిరుమలగిరిలో బీఆర్ఎస్ రజతోత్సవం సందర్భంగా పార్టీ జెండా ఎగురవేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి


నాగారం నుంచి రజతోత్సవ సభకు తరలివెళుతున్న నాయకులు


ఆత్మకూర్.ఎస్ : మండల కేంద్రంలో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు


పెన్‌పహాడ్‌లో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరించి సభకు తరలుతున్న బీఆర్ఎస్ శ్రేణులు


చివ్వెంల : మండలం పిల్లలజెగ్గు తండాలో బీఆర్ఎస్ జెండా ఎగుర వేస్తున్న నాయకులు


సూర్యాపేట రూరల్ : ఎండ్లపల్లిలో గులాబీ జెండా ఎగురవేసి వరంగల్ రజతోత్సవ సభకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు


మోతె : రాఘవపురం ఎక్స్‌రోడ్డు వద్ద బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు


మోతె : రావిపహాడ్ నుంచి సభకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు


నేరేడుచర్ల : నేరేడుచర్ల మున్సిపాలిటీలో గులాబీ జెండాను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు


గరిడేపల్లి మండలం నుంచి రజతోత్సవ సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు


హుజూర్‌నగర్ రూరల్ : హుజూర్‌నగర్ మండలం వేపల సింగారంలో జెండా ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


మఠంపల్లి నుంచి రజతోత్సవ సభకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు


హుజూర్‌నగర్ పట్టణంలో జెండా ఆవిష్కరించి రజతోత్సవ సభకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు


మేళ్లచెర్వులో..


పాలకవీడులో..


చింతలపాలెంలో..

## తొలి తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించాలి : లక్ష్మీనారాయణ


తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న తొలి తెలంగాణ ఉద్యమకారులు

సూర్యాపేటటౌన్, ఏప్రిల్ 27 : 1969 తొలి తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బొమ్మిడి లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద 1969 తొలి తెలంగాణ ఉద్యమకారులతో ఆయన నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. కార్యక్రమంలో కిషన్‌నాయక్, కక్కిరేణి వెంకన్న, వున్నం సత్యనారాయణ, హజారి రంగయ్య, కొల్లూరి రామారావు, బందు రుద్రమ్మ, చిత్రం భద్రమ్మ, బత్తుల మల్లమ్మ, ఓరుగంటి రాదమ్మ, నర్సింహారావు ఉన్నారు.

## తైక్వాండోలో గోల్డ్ మెడల్ సాధించిన గమన్ రెడ్డి


గోల్డ్ మెడల్ సాధించిన గమన్ రెడ్డి

నేరేడుచర్ల, ఏప్రిల్ 27 : తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ యూసుఫ్‌గూడలో జరిగిన మొదటి ఇండో నేపాల్ ఇంటర్నేషనల్ చాంపియన్ షిప్ –2025 అండర్ 22 కిలోల విభాగంలో నేరేడుచర్లకు చెందిన కొణతం గమన్ రెడ్డి గోల్డ్ మెడల్ సాధించారు. బ్లాక్ బెల్ట్ గ్రేడ్‌లో ఉన్న గమన్ రెడ్డి ఇప్పటి వరకు జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మొత్తం 8 మెడల్స్ సాధించాడు. 2025లో పంజాబ్, శ్రీలంక, అర్జెంటీనాలో జరుగబోతున్న ప్రపంచ స్థాయి పోటీలకు సన్నద్ధమవుతున్నారు. గమన్‌రెడ్డి నేరేడుచర్ల మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణ రెడ్డి, విజయలక్ష్మీల మనుమడు. గోల్డ్ మెడల్ సాధించడం పట్ల తల్లిదండ్రులు ఉదయ్‌కుమార్ రెడ్డి, శోభన కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు అభినందించారు.

## స్వర్ణభారతి ట్రస్టు ఆధ్వర్యంలో అన్నదానం

కోదాడ, ఏప్రిల్ 26 : పేదల ఆకలి తీర్చేందుకు స్వర్ణభారతి ట్రస్టు ఆధ్వర్యంలో చేస్తున్న అన్నదానానికి దాతలు సహకరంచడం అభినందనీయం కోదాడ మాజీ సర్పంచ్, ట్రస్టు గౌరవ సలహాదారులు పైడిమర్రి సత్తిబాబు అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ ఆవరణలో అర్వపల్లి భద్రమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ట్రస్టు సభ్యులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో చారుగుండ్ల రాజశేఖర్, పందిరి సత్యనారాయణ, రాయపూడి వెంకటనారాయణ, యాద సుధాకర్, వెంపటి వెంకటనారాయణ, పత్తి నరేందర్, సాయి, కొత్తూరు శ్రీనివాసరావు, వంగవీటి లోకేష్, రవికుమార్, బండారు శ్రీనివాసరావు, రామకృష్ణ, నాగేశ్వరరావు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆగి ఉన్న లారీని ఢీ కొట్టిన కారు

### – అత్త మృతి, అల్లుడికి గాయాలు

మునగాల, ఏప్రిల్ 27 : ఆగి ఉన్న లారీని కారు వెనుక నుంచి ఢీ కొట్టడంతో అత్త మృతి చెందగా అల్లుడికి స్వల్ప గాయాలైన సంఘటన శనివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కోదాడ మండలం గుడిబండ గ్రామానికి చెందిన పొనగండ్ల జ్యోతి(49) కోదాడలోని శివసాయి నగర్‌లో నివాసం ఉంటున్నది. వారం రోజుల క్రితం హైదరాబాద్‌లో ఉంటున్న తన అక్క పద్మ ఇంటికి వెళ్లింది. అల్లుడు నరేంద్రరెడ్డి హైదరాబాద్‌లో ఉండడంతో అతని కారులో ఇద్దరు కలిసి రాత్రి 8 గంటల సమయంలో హైదరాబాద్ నుంచి కోదాడకు బయల్దేరారు. రాత్రి 12 గంటల సమయంలో మునగాల వద్ద ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీ కొట్టడంతో జ్యోతి అక్కడికక్కడే మృతి చెందింది. నరేంద్రరెడ్డికి స్వల్ప గాయాలయ్యాయి. మృతురాలి భర్త రామిరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ వెంకటరత్నం తెలిపారు.

## పశువులను రోడ్లపైకి వదలద్దు : ఎస్ఐ

మునగాల, ఏప్రిల్ 27 : మండలంలోని జాతీయ రహదారి వెంట ఉన్న గ్రామాల రైతులు తమ పశువులను మేత కోసం బయటికి వదలవద్దని ఎస్ఐ ప్రవీణ్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పశువులను వదలడం జాతీయ రహదారిపై ప్రమాదాలతో మృతిచెందుతున్నాయని తెలిపారు.

## గడ్డివాము దగ్ధం

నేరేడుచర్ల, ఏప్రిల్ 27 : ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధమైన సంఘటన నేరేడుచర్ల మున్సిపాలిటీలో ఆదివారం చోటు చేసుకుంది. పట్టణంలోని సింగు మోహన్‌రావుకు సంబంధించిన ఐదెకరాల గడ్డిని కట్టలు కట్టి వాముగా వేశాడు. ఆదివారం తెల్లవారుజామున ప్రమాదవశాత్తున గడ్డి వాము నుంచి మంటలు ఎగిసిపడ్డాయి. వెంటనే స్థానికులు ఫైర్ ఇంజిన్‌కు ఫోన్ చేయగా వారు వచ్చి మంటలను అదుపు చేసే సరికి గడ్డి మొత్తం దగ్ధమైంది. సుమారు రూ. 70వేల విలువగల గడ్డి దగ్ధమై నష్టపోయానని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరాడు.

## క్యాన్సర్ బాధితుడికి ఆర్థిక సాయం

కోదాడ రూరల్, ఏప్రిల్ 27 : కోదాడ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు క్యాన్సర్ బాధితుడికి ఆదివారం రూ.15వేలు ఆర్థిక సాయం ఆదివారం అందించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థి ఎండీ ఇషాద్ తండ్రి యాకూబ్ రిక్షా కార్మికుడికి క్యాన్సర్ బారిన పడటంతో కుటుంబ పోషణ భారంగా మారింది. విషయం తెలుసుకున్న ఉపాధ్యాయులు ఆర్థిక సాయం అందించి తమ దాతృత్వం చాటుకున్నారు. ఉపాధ్యాయులను మండల విద్యాధికారి ఎండీ సలీంషరీఫ్ అభినందించారు. హెచ్‌ఎం డి.మార్కండేయ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భార్యతో గొడవ పడి భర్త ఆత్మహత్య


జనార్దన్ (ఫైల్)

అర్వపల్లి, ఏప్రిల్ 27 : భార్యతో గొడవపడి భర్త ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని కొమ్మాల గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ బాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట మండలం గాంధీనగర్‌కు చెందిన జక్కలి జనార్దన్ (30) మండల పరిధిలోని కొమ్మాల గ్రామానికి చెందిన నవ్యను 9 సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరిద్దరికి ఇద్దరు ఆడపిల్లల సంతానం కాగా ఉగాది పండుగ సందర్భంగా నవ్య పిల్లలతో కలిసి కొమ్మాలకు వచ్చి ప్రస్తుతం ఇక్కడే ఉంటుంది. మూడు రోజుల క్రితం భర్త జనార్దన్ భార్య వద్దకు వెళ్లి ఉండగా ఈ నెల 26వ తేదీ రాత్రి భార్యతో గొడవ పెట్టుకొని బయట పడుకుంటాను అని చెప్పి అర్ధరాత్రి దాటిన తర్వాత కొమ్మాల గ్రామ శివారు వ్యవసాయ భూమిలోని రేకుల షెడ్డులో ఉరి వేసుకొని చనిపోయాడు. మృతుని తల్లి పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపాడు.

## వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి : డీఎస్పీ

సూర్యాపేటటౌన్, ఏప్రిల్ 27 : ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని డీఎస్పీ పార్థసారధి అన్నారు. సువెన్ ఫార్మా కంపెనీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక భరోసా సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కంపెనీ హెచ్‌ఆర్ మేనేజర్ బి.వెంకటరమణ, డిప్యూటీ మేనేజర్ దుస్సా సైదులు పాల్గొన్నారు.

## దొంగతనాల నివారణకు సూచనలు పాటించాలి : ఎస్పీ

సూర్యాపేటటౌన్, ఏప్రిల్ 27 : దొంగతనాల నివారణకు పోలీసు శాఖ పటిష్టంగా పని చేస్తూ, ఉన్నత స్థాయి అధికారుల సూచనలు పాటించాలని ఎస్పీ కె.నరసింహ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేసవి సెలవుల నేపథ్యంలో ఊర్లకు వెళ్లే వారు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఎక్కువ రోజులు ఇండ్లు వదిలి వెళ్లే వారు ఇరుగు, పొరుగు వారికి, పోలీసులకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. అత్యవసర సమయంలో 100కు ఫోన్ చేయాలని పేర్కొన్నారు.


మోతె నామరం జడ్పీహెచ్ఎస్‌లో..


పెన్‌పహాడ్ అనంతారం జడ్పీహెచ్ఎస్‌లో..


సూర్యాపేట టౌన్ : సిద్ధార్థ పాఠశాలలో.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మోతె, ఏప్రిల్ 27 : మండల పరిధిలోని నామవారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో (2001–2002) సంవత్సరంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు రాఘవపురం ఎక్స్ రోడ్డు శ్రీ రామ ఫంక్షన్ హాలులో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. 24 ఏళ్ల తర్వాత బాల్య మిత్రులు ఒక చోట కలుసుకోవడం చెప్పుకోలేని మధుర అనుభవాన్ని నెమరవేసుకున్నారు.అనంతరం ఆనాటి విద్యాబుద్దులు నేర్పించిన గురువులకు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సమ్మేళనంలో ఉపాధ్యాయులు గౌవుట్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ యాదయ్య, జి. సత్యనారాయణ, ప్రసన్న కుమార్గారు, నర్సిరెడ్డి, సంజీవరెడ్డి, అశోక్‌రెడ్డి, రామారావు, పద్మజ, గోవర్ధన్‌రెడ్డి, ఎండి కాజా, వారితో పాటు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్/సూర్యాపేటటౌన్ : పెన్‌పహాడ్ మండలంలోని అనంతారం జడ్పీహెచ్ఎస్‌లో 1994–95 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సిద్ధార్థ హై స్కూల్‌లో 2001–02 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం సమ్మేళనమయ్యారు.